# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 1-1-2026 పేజీలు : 7


వరంగల్ : డిసెంబరు 31 : కొత్త సంవత్సరానికి కొంగొత్త ఆశలతో జిల్లా వాసులు స్వాగతం పలికారు. 2025 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ.. 2026కు స్వాగతం పలుకుతూ బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు పట్టణంతో పాటు జిల్లావ్యాప్తంగా యువత కేరింతలతో హంగామా చేశారు. తమ ఆశలు ఫలించాలని, కోరికలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ న్యూ ఇయర్‌కు వెల్‌కమ్ చెప్పారు. ఈ సంవత్సరంలో మంచి వర్షాలు కురిసి పంటలు పండాలని రైతులు, వ్యాపారాలు వృద్ధి చెందాలని వ్యాపార వర్గాలు, వేతనాలు పెరగాలని ఉద్యోగులు, పోస్టులు భర్తీ చేయాలని నిరుద్యోగులు, ప్రజల్లో తమ పలుకుబడి పెరగాలని రాజకీయ నాయకులు.. ఇలా ఎవరికి వారు తమ ఆశలు. ఆశయాలు నెవరేరాలని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంత విశ్వంలో కాలచక్రపు పొత్తిళ్లోకి 2025 సంవత్సరం చేరిపోయింది. ఎన్నో తీపి చేదుగుర్తులను మనకు వదిలి మరలిపోయింది. ఆనందోత్సహాలను, నూతనోత్తేజాన్ని నింపి కొత్త అనుభూతుల్ని పంచేందుకు 2026 మన ముగింట నిలిచింది. గత చరిత్రతో కూడిన వర్తమాన అంశాల అనుభవాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపంలో అందించేందుకు నూతన సంవత్సరం వచ్చింది. ఈక్రమంలో డిసెంబరు 31ని చిరకాలం గుర్తుండి పోయే ఓ కమ్మని తీపిగుర్తుగా ఘనంగా జరుపుకోవడానికి పట్టణమంతా సిద్ధమైంది. వస్తువుల కొనుగోళ్లతో మార్కెట్‌లో సందడిగా కనిపించింది.




## నార్లాపూర్ నూతన పోలీస్ స్టేషన్‌ను

# ప్రారంభించిన మంత్రి సీతక్క

### మేడారం జాతర దృష్ట్యా కీలక ముందడుగు

2 లో..

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో నూతనంగా నిర్మించిన నార్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం పంచాయతీ,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ప్రారంభించారు.ఈ కార్యక్రమం ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,ఓఎస్డీ శివం ఉపాధ్యాయ,ఏఎస్పీ ఏటూరు నాగారం మనన్ బట్ పాల్గొన్నారు.ఈ పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ అధికారి ఎస్సై,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ స్థాయిలలో సుమారుగా 30 మంది పని చేయనున్నారు.






## కాంగ్రెస్ నేతల అరాచకాలు

# సాగనివ్వం..

6 లో..

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

# నార్లాపూర్ నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క

## మేడారం జాతర దృష్ట్యా కీలక ముందడుగు




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో నూతనంగా నిర్మించిన నార్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం పంచాయతీ,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ప్రారంభించారు.ఈ కార్యక్రమం ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,ఓఎస్డీ శివం ఉపాధ్యాయ,ఏఎస్పీ ఏటూరు నాగారం మనన్ బట్ పాల్గొన్నారు.ఈ పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ అధికారి ఎస్సై,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ స్థాయిలలో సుమారుగా 30 మంది పని చేయనున్నారు.ఈ నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం మేడారం మహాజాతర దృష్ట్యా ఎల్లప్పుడూ ప్రజలకు, భక్తులకు గుత్తికొయ గిరిజన ప్రజలకు అందుబాటులో ఉంటూ,శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.జాతరసమయంలో లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ,వేగవంత మైన పోలీస్ సేవలు అందించడంలో ఈ స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.నార్లాపూర్ పోలీస్ స్టేషన్ హౌస్ అధికారిగా ఎస్సై అచ్చ కమలాకర్ విధులు నిర్వహించనున్నారు.పస్ర పరిధిలో ఈ స్టేషన్ పని చేస్తుంది.పస్ర సిఐ దయాకర్ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తారు.జిల్లాలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నూతన స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు, ఇది ప్రజలకు మరింత చేరువైన,సమర్థవంతమైన సేవలకు నాంది పలుకుతుందని అన్నారు.

# శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలీ

## రావు పద్మ మాజీ బిజెపి అధ్యక్షులు



**రాయపర్తి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బంధన పల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేసి కాల్చి బూడిద చేయడానికి యత్నించిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాయపర్తి మండలం భంధనపల్లి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ శ్రేణులు శివాజీ విగ్రహాన్ని నీటితో శుభ్రపరుచి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలోబీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్య అతిథులుగాహాజరయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొగలాయిల పాలనలో చిత్రహింసలకు గురి అయి మాన ప్రాణాలను బలిదానం చేసిన హిందువులకు నేనున్నాను అంటూ హిందువుల పక్షాన నిలబడి కొట్లాడి మొగలాయిలను తరిమి కొట్టి యావత్ హిందూ సమాజానికి అండగా ఉండి వీరోచిత పోరాటం చేసిన యోధుడు ఛత్రపతి శివాజీ అని, హిందువుల హృదయాలలో చిరస్థాయిగా సుస్థిర స్థానం సంపాదించుకున్న ఛత్రపతి శివాజీ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న భంధనపల్లి గ్రామస్తులు ఆయన స్ఫూర్తి ని,ఆయన వీరోచిత పోరాట గాధలను రాబోయే తరాలకు తెలియజేసి యువతలో, విద్యార్థులలో నరనరాన దేశభక్తిని పెంచే విధంగా శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొంత మంది దుండగులను అర్ధరాత్రి విగ్రహాన్ని ధ్వంసం చేసి కాల్చి బూడిద చేయడానికి యత్నించడం చాలా దురద ృష్టకరమైన సంఘటన అని,ఈఘటన పై పోలీసులు వెంటనే విచారణ జరిపి ఘటనకు పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో హిందువులను పెద్ద ఎత్తున సంఘటితం చేసి పోరాటం చేస్తామనితెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల శ్రవన్ ,మాజీ మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల అనిల్ ,యువ మోర్చాజిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, మండల ఉపాధ్యక్షులు గోరంట్ల ప్రభాకర్, యువమోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్, బిజెపి మండల కార్యదర్శి కొంగ అశోక్ నాయకులు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- విద్యార్థుల సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదు**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్**



**వెంకటాపురం,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56వ ఆవిరావే దినోత్సవ వేడుకలు బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా అశోక్ మాట్లాడుతూ..భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970 సంవత్సరంలోని కేరళలోని త్రివేండం నగరంలో స్వాతంత్రం,ప్రజాస్వామ్యం,సోషలిజం లక్ష్యాలతో అధ్యయనం-పోరాటం నినాదంతో డిసెంబర్ 29,30,31తేదీలలో 8 మంది తోటి ఏర్పడి,నేడు దేశంలోనే 30 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిరవేంచిందని అన్నారు.నేడు దేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన,శాస్త్రీయమైన ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు.కానీ నేడు దేశంలో పరిపాలిస్తున్నటువంటి మతోన్మాద బిజెపి పార్టీ విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చి అశాస్త్రీయమైన,చరిత్రని వక్రీకరించే విద్యను నేడు విద్యార్థులకు అందిస్తుందని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేదని,తక్షణమే మంత్రిని నియమించి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్,ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేసి,సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వినీత్,అరవింద్ మహేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హెూటల్ అశోక గ్రాండ్‌నీ ప్రారంభించిన మంత్రి సీతక్క

**ఏటూర్ నాగారం డిసెంబర్ 31 ప్రజాజ్యోతి**



ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిప్ప అశోక్ మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన హెూటల్ అశోక గ్రాండ్ నీ రిబ్బన్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు వారు ప్రారంభిస్తున్న వ్యాపారంలో ఉన్నతంగా ఎదగాలని వారికి వారికి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇటీవలే జరిగిన సీఎం కప్ 2025 గేమ్స్ లో జరిగిన పోటీల్లో గెలుపొందిన కరాటే క్రీడాకారులకు మంత్రి సీతక్క చేతుల మీదుగా నగదు బహుమతి అందచేశారు వారు జాతీయ స్థాయిలో కూడా రాణించి ములుగు జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న నాయకులు గంపల శివ. తదితరులు పాల్గొన్నారు

# ఛత్రపతి శివాజీ విగ్రహం దగ్ధనికి ప్రయత్నించ్చిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

## మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్

**రాయపర్తి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామంలో బుధవారం స్థానిక గ్రామస్తులు ఏర్పాటు చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహనని మంగళవారం రాత్రి కొంత మంది దుండగులు విగ్రహానికి నిప్పు ఆంటీచగా కొంత మేర విగ్రహం కాలిపోయినది. బుధవారం రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి విగ్రహాన్ని పరిశీలించి ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక గొప్ప భారతీయ యోధుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, పశ్చిమ భారతదేశంలో స్వతంత్ర రాజ్య స్థాపనకై పోరాడిన యుద్ధ వ్యూహ నిపుణుడు మరియు ఆదర్శ పాలకుడు , చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు, న్యాయ భావనతో ఎదిగిన నాయకుని విగ్రహన్ని నిప్పంటించిన దుండగలను కఠినంగా శిక్షించాలని అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుగులోత్ ఆకిరి నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కౌడగాని నర్సింగారావు, దీప్ల నాయక్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, జీవన్, ఐత రవి, అడ్డాల నాగేశ్వరావు, వాలు నాయక్, మాసంపల్లి రమేష్, కిషన్ రావు, సంపత్ రావు, కోటేశ్వరరావు, గద్దె మోహన్, రాజేందర్, అరవింద్, దేవా, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం (బైక్ )ఢీకొని వృద్ధుడు మృతి

**రాయపర్తి,డిసెంబర్,31,ప్రజా జ్యోతి**



ద్విచక్ర వాహనం (బైక్) ఢీకొని వ ృద్ధుడు మ ృతి చెందిన సంఘటన మండలంలోని మైలారం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు, గ్రామస్తులు,పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం మైలారం గ్రామానికి చెందిన గాడిపెల్లిపెంట య్య(70) బట్టలను ఇస్త్రీ చేయించుకొని తిరిగి ఇంటికి వెళ్తుండగా వరంగల్ నుండి తొర్రూరు వైపు వెళు తున్న టూ వీలర్ బైక్ అతి వేగంగా వచ్చి ఢీకొట్టడంతో వ ృద్ధుడు అక్కడికక్కడే మ ృతి చెందాడు..కాగా మ ృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం వర్ధన్నపేట హాస్పిటల్ కు తరలించారు.మ ృతుని కుమారుడు వెంకన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

# ఏజెన్సి షెడ్యూలు తెగలు అటవీ ప్రాంత పరంపరగత జాతులకు పోడ్ భూములపై హక్కు కల్పించండి

**- సర్పంచ్ మోడెం సమ్మక్క**

**ఉప సర్పంచ్ బలుగూరి శ్రీను మాదిగలకు ఘనంగా సన్మానించిన ఎమ్మార్పీఎస్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం రంగాపూర్ గ్రామంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ స్టేట్ ఛైర్మన్,ములుగు జిల్లా కలెక్టర్ అదేశాలమేరకు ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్స్ రైట్స్ డే) సమావేశం జరిగింది. సమావేశం గ్రామ సర్పంచ్ మోడెం సమ్మక్క సభాధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక తహశీల్దార్ హాజరు కాగా . ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు నెమలి నర్సయ్యమాదిగ హాజరై మాట్లాడారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో 1950 కంటే ముందు నుండి నివసిస్తున్న పరంపరాగత జాతులు సాగు చేసుకుంటున్న రెవెన్యూ, అటవీ భూములకు పట్టాలు పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం 2006లో చట్టం ను 2007 నుండి కేవలం గిరిజన తెగలకు మాత్రమే పంపిణీ చేస్తున్నటువంటి అటవీ భూముల పట్టాలు ఆ ప్రాంతంలో నివసిస్తున్నటు వంటి అటవీ ప్రాంత పరంపరగత జాతులైన మాదిగ,మాల,మన్నేపు, నేతకానీ,కుల వృతులైన చాకలి మంగలి వడ్రంగి గౌడ సంచార జాతుల ప్రజలు ఆనాదిగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పట్టాలు పంపిణీ చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ.. అధికారులు అమలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి రమేష్ మాదిగ, వట్టం నాగయ్య, నేరెళ్ల నర్సయ్య, సన్న గుండ్ల వెంకటేశ్వర్లు (మైత్రి),దాసరి రామదాస్ కాసగాని బిక్షం గౌడ్ గోగుల బయన్న బొజ్జ రమేష్ పయ్యముల భగవంతు, జన్ను కరా?కర్ మాదిగ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బహుజనుల పురాణమే బసవపురాణం

**బహుభాషా కోవిదుడు,తెలంగాణ ఆదికవి, పాల్కురికి సోమనాథుడు**

**సోమనాథుడి రచనలు విశ్వవ్యాప్తం**

**సిద్ధార్థ విద్యాలయంలో కన్నుల పండువగా సోమనాథ కళా పీఠం పురస్కార ప్రదానోత్సవం**

**వీరశైవ సాహిత్యం- సామాజిక దృక్పథం, ఓం నమః శివాయ గ్రంథాల ఆవిష్కరణ**

**ప్రసంగించిన సాహితీ వేత్తలు**

**పాలకుర్తి: డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** పాల్కురికి సోమనాథుడు రచించిన బసవపురాణం బహుజనుల పురాణమని శ్రీలేఖ సాహితీ సంస్థ అధ్యక్షులు డాక్టర్ టి. శ్రీరంగ స్వామి అన్నారు. సోమనాథ కళాపీఠం పురస్కారాల ప్రదానోత్సవం బుధవారం మండల కేంద్రంలోని సిద్దార్థ విద్యా లయంలో సోమనాథ కళా పీఠం అధ్యక్షతన కన్నుల పండువగా జరిగింది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సోమనాథుడు 12వ శతాబ్దానికి చెందిన గొప్ప తెలుగు కవి అని, బహుభాషా కోవిదుడని, వీరశైవ మత వ్యాప్తికి క ృషి చేసినారని అన్నారు. తెలుగు, కన్నడ సంస్కృత , మరాఠీ, తమిళ భాషలో పాండిత్యం సంపాదించారని తను రచించిన బసవపురాణం, పండితారాధ్య చరిత్ర వంటి గ్రంథాలతో తొలి కావ్యాలు రచించి వీరశైవ సిద్ధాంతాలను ప్రచారం చేశారని అన్నారు. గ్రాంధిక భాషకు భిన్నంగా సామాన్యులకు అర్థమయ్యేలా జన భాషలో రచనలు చేసి తెలుగు సాహిత్యంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని అన్నారు. వర? వ్యవస్థను ఆచారాలను వ్యతిరేకించి భక్తి మార్గాన్ని సమానత్వాన్ని బోధించారని అన్నారు. వీరశైవభక్తిని సామాజిక సమానత్వాన్ని ప్రజలకు చేరడంలో కీలక పాత్ర పోషించి ఒక విప్లవ కవి, రచయితగా నిలిచారని కొనియాడారు. ఈ మట్టి పరిమళాలలో సోమనాథుడి తత్వం ఉందని అవి అంది పుచ్చుకుని యువత సాహిత్య రంగంలో ముందుకు సాగుతోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో సోమనాథుడి స్ఫూర్తితో ఎన్నో బహుజన, సామాజిక, సమానత్వ పోరాటాలు జరిగాయని తెలిపారు. అనంతరం పురస్కార ప్రదానోత్సవం జరిపారు. సోమనాథ సాహిత్య పురస్కారం డాక్టర్ దివాకర్ల రాజేశ్వరి, సోమనాథ సామాజిక శోధన పురస్కారం డాక్టర్ పండితారాధ్యుల సీత, సోమనాథ రంగస్థల పుర స్కారం మోహన్ సేనాపతి, పందిళ్ళ శేఖర్ బాబు రాజయ్య శాస్త్రి స్వఛరేద భాషా సేవా పురస్కారం కోడిహల్లి మురళీమోహన్, వీరమనేని చలపతిరావు సాహిత్య పురస్కారం డాక్టర్ చెన్నమనేని పద్మ, బండారు తమ్మయ్య సాహిత్య పురస్కారం డాక్టర్ దామెర వెంకట సూర్యారావు, డాక్టర్ రాపోలు సోమయ్య ప్రతిభా పురస్కారం బొడిగె సూర్య ప్రకాష్, పద్య ప్రవాహ బిరుదును డాక్టర్ కె బాలస్వామి లకు, అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ సత్తెనపల్లి బాబు రచించిన వీరశైవ సాహిత్యం– సామాజిక ద ృక్పథం, డాక్టర్ కె. బాల స్వామి రచించిన ఓం నమ: శివాయ గ్రంథాలను ఆవిష్క రించి సాహితీ వేత్తలకు అందించారు. హైదరాబాద్ కు చెందిన కుమారి వైట్ల స్నిషిక, స్థానిక సిద్ధార్థ విద్యాలయ విద్యార్థిని పెందోట శ్రేష్టల కూచిపూడి స్వాగత న ృత్యం విద్యార్థినులు పఠించిన సోమనాథుని పద్యాలు, ప్రదర్శించిన జానపద న ృత్య అలరించాయి. ఈ కార్య క్రమంలో బసవక ృప పత్రిక సంపాదకుడు ప్రొఫెసర్ ఆవుటి జగదీష్, తెలంగాణ హైకోర్టు న్యాయవాది హేరూర్ విజయకుమార్ దంపతులు, దేవస్థాన ఈ.ఓ భాగం లక్ష్మీ ప్రసన్న,వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు సంకటాల సోమేశ్వర్, పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్, సోమనాథ కళా పీఠం ఉపాధ్యక్షులు డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఇమ్మడి దామోదర్, సంయుక్త కార్యదర్శులు జక్కుల ఊర్మిళ రవీందర్, మామిండ్ల రమేష్ రాజా, కోశాధికారి రాపాక విజయ్, కార్యవర్గ సభ్యులు రాపాకా రమేష్, బజ్జూరి వేణుగోపాల్, డాక్టర్ రాపోలు వెంకటేశ్వర్లు, గుమ్మడిరాజుల సాంబయ్య, మెరుగు మధుసూదన్, గూడూరు లెనిన్, మార్గం సాయి సందేష్ తేజ, సిద్దార్ధ విద్యాలయం కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ, ఉపాధ్యాయులు జీవంజి దామోదర్, బుర్రి జయలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు




**వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివ ృద్ధిలో భాగంగా 2025 సంవత్సరంలో సాధించిన పురోగతి, మిగిల్చిన మధుర స్మ ృతులు మరియు విజయాలను ఈ సందరరేగా గుర్తు చేసుకుంటూ, వాటి సాధన కోసం అంకిత భావంతో క ృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరికీ కలెక్టర్ హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కొత్త సంవత్సరం 2026 జిల్లా వాసులందరికీ సుఖ సంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలు చేపట్టిన ప్రతి కార్యం నిర్విఘ్నంగా విజయవంతం కావాలని, సమష్టి క ృషితో వరంగల్ జిల్లా అభివ ృద్ధిలో మరిన్ని మైలురాళ్లు అధిరోహించి, రాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం అందరికీ కొత్త ఆశలు, నూతన ఉత్సాహం, మరిన్ని విజయాలను అందించాలని కలెక్టర్ తన సందేశంలో పేర్కొన్నారు.

# కోటగుళ్లను సందర్శించిన ఎంపీడీవోల బృందం

**స్వామివారికి ప్రత్యేక పూజలు**






**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 31:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను బుధవారం భూపాలపల్లి జిల్లాలో పనిచేసే ఎంపీడీవోలు చిట్యాల జయశ్రీ , టేకుమట్ల అనిత, మొగుళ్ళపల్లి జి సురేందర్, కాటారం ఎ బాబు, గణపురం లంకపల్లి భాస్కర్ ఎంపీడీవో ల బ ృందం సందర్శించారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఎంపీడీవోల బ ృందాన్ని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# వే బ్రిడ్జి కొలతలతో ఖచ్చితత్వం మెరుగుపడుతుంది

**భూపాలపల్లి సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**

**ఓపెన్ కాస్ట్- 3 నూతన వే బ్రిడ్జ్ ప్రారంభించిన జిఎం**

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 31:** వే బ్రిడ్జి కొలతలతో ఖచ్చితత్వం మెరుగుపడుతుందని భూపాలపల్లి సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు . బుధవారం గణపురం మండల కేంద్రంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ త్రీలో నూతనంగా నిర్మించిన వే బ్రిడ్జ్ సింగరేణి అధికారులతో కలిసి జిఎం ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కొత్తగా నిర్మించిన వే బ్రిడ్జి ప్రారంభంతో బొగ్గు రవాణా, కొలతల ఖచ్చితత్వం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. దీంతో ఉత్పత్తి ప్రక్రియ వేగవంతం కావడంతో పాటు పారదర్శకత కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



# పెంకవాగు గ్రామంలో మలేరియా సర్వే నిర్వహించిన వైద్య సిబ్బంది


**వెంకటాపురం,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం బుధవారం తిప్పాపురం సబ్ సెంటర్ పరిధిలోగల పెంకవాగు గ్రామంలో వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలతో కలిసి ఇంటింటి మలేరియా సర్వే నిర్వహించడం జరిగింది.రక్తపోటు,మధుమేహం ఉన్న రోగులకు నెలవారిమందులు తప్పనిసరిగా వాడాలని సూచించారు.వ్యాధుల నుండి గ్రామస్తులు జాగ్రత్తలు పాటించాలని,చలికాలంలో వంటి నిండా స్వట్టర్లు,దుప్పట్లు ధరించాలని వైద్య సిబ్బంది తెలిపారు.రక్తపూత సేకరణ రెండు,ఆర్డిటి నిర్ధారణ పరీక్షలు రెండు,ఇద్దరు బాలింతలకు జలుబు,దగ్గుకి మందులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# మరణించిన కారోబార్ దూడయ్య కుటుంబానికి తోటి కారోబార్ల ఆర్థిక భరోసా

**పదివేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేత**

**చెన్నారావుపేట డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామ పంచాయితీలో గత 35 ఏళ్లుగా కారోబార్‌గా విశేష సేవలందించి, ఇటీవల అనారోగ్యంతో మరణించిన కంచ దూడయ్య కుటుంబాన్ని తోటి కారోబార్లు పరామర్శించారు.బుధవారం మండల కారోబార్ల యూనియన్ ఆధ్వర్యంలో దూడయ్య కుమారులు అనిల్, ప్రవీణ్‌లకు 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దశాబ్దాల కాలం పాటు గ్రామానికి సేవ చేసిన దూడయ్య మృతి పట్ల వారు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కారోబార్ల యూనియన్ సభ్యులు ప్రభాకర్ రాజు, వెంకటరెడ్డి, పాషా, పంతు, బాబు, యాకయ్య, ఐలయ్య, రాజేంద్రప్రసాద్, శ్యాం కుమార్, సురేష్, లింగ్య, నరేందర్, నవీన్, దేవ్ సింగ్, లక్ష్మీనారాయణ, రాజేందర్, వెంకన్న, కే.రాజు, తిరుపతి, రమేష్, రవి, బోడ శ్రీనివాస్, నాయక్, బోడ ప్రవీణ్, చేలువేరు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# చెన్నారావుపేటలో పోలీసుల ముమ్మర తనిఖీలు

**శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి**



**చెన్నారావుపేట డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి ) :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చెన్నారావుపేట మండల కేంద్రంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. బుధవారం రాత్రి మండలంలోని ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు వాహన తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా పోలీసులు స్థానిక యువతను, ప్రజలను కలిసి వేడుకల నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త సంవత్సరం పేరుతో అర్ధరాత్రి వరకు రోడ్లపై తిరుగుతూ, అల్లర్లు చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేసినా లేదా గొడవలకు దిగినా వెంటనే 'డైల్ 100' కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు అన్నారు. ప్రాణ రక్షణ కోసం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, మిమ్మల్ని నమ్ముకొని మీ వెనకాల ఒక కుటుంబమే ఉందనే విషయం గుర్తుపెట్టుకోవాలని తెలిపారు.తాగిన మత్తులో ఉన్న అల్లరి మూకలతో ఇతరులకు ఇబ్బంది కలగకుండా పోలీసులు రాత్రంతా పెట్రోలింగ్ నిర్వహిస్తారని,రాత్రి 11 గంటల తర్వాత మండలమంతా పోలీసుల పూర్తి పర్యవేక్షణలో ఉంటుంది.శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ఎస్ఐ రాజేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీ ములుగు ఎన్. రవీందర్‌కు రాష్ట్ర ప్రభుత్వ శౌర్య పథకం

**- ఘనంగా అభినందించిన ములుగు జిల్లా ఎస్పీ**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని డిఎస్పీ ఎన్.రవీందర్ కురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన శౌర్య పథకంను ప్రదానం చేసింది.తన సేవా కాలంలో చూపిన అసాధారణ ధైర్య సాహసాలు,కర్తవ్యనిష్ఠకు గాను ఈ పురస్కారం అందించబడింది.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ డీఎస్పీ ఎన్. రవీందర్ ను ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సత్కరించారు.కాగా రాష్ట్ర ప్రభుత్వం డిఎస్పీచేసిన కఠినమైన అటవీ ప్రాంతాల్లో మావోయిస్టు నిరోధక చర్యల్లో చేసిన కృషికి,వరద సహాయక చర్యల్లో,ఎమ్మెల్యే,ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తు నిర్వహణలో,గ్రామ పంచాయతీ ఎన్నికలు, మేడారం మహాజాతర నిర్వహణలో డీఎస్పీ రవీందర్ చూపిన ధైర్యం,సమర్థత ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు.ఇలాంటి అధికారులు జిల్లా పోలీస్ విభాగానికి గర్వకారణమని, యువ పోలీస్ అధికారులకు ఆదర్శంగా నిలుస్తారని ఎస్పీ తెలిపారు.

# నేతకాని సంఘం పెద్దల కమిటీ ఎన్నిక

**సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు**

**నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడీ ఈశ్వర్**



**వెంకటాపురం డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం వాడగూడెం గ్రామంలోని నేతకాని వీధి(1) లో తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్, నాయకులు జాడి సతీష్ కుమార్,జిమిడి దుర్గారావు ఆధ్వర్యంలో బుధవారం కుల పెద్దల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో గ్రామంలో సమస్యలపై,ఆర్థిక స్థితి గతులు,జీవన విధానంపై గ్రామ అభివృద్ధికై చర్చించడం జరిగింది.సమస్యల పరిష్కారం కొరకు ఇప్పటి నుండి ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సమావేశంలో నిర?యించినట్లు తెలిపారు.అలాగే నేతకాని వీధి పెద్దలుగా 26 మందిని ఎన్నుకున్నట్లు తెలిపారు.నేతకాని పెద్దలుగా జాడి వెంకటేశ్వర్లు,జిమిడి దుర్గయ్య,జిమిడి మోహన్ రావు,తాటి పెల్లి రాములు,జాడి సత్యనారాయణ,జాడి దేవయ్య,జాడి మల్లేశ్,సునారికాని కొండలరావు,జాడి కొమరయ్య,జాడి శ్రీను,జాడి సతీష్,జాడి అరుణ్,జిమిడి కొండలరావు,దుర్గం నరసింహ రావు,జిమిడి బాబూరావు,జాడి పెద్ద వెంకటేశ్వర్లు,గోగు సమ్మయ్య,జిమిడి బాబూరావు,జాడి రాజు, జిమిడి దుర్గారావు,దుర్గం బాబు,జిమిడి దేవేందర్,జాడిజనార్ధన్,జిమిడి శ్రీను,కావిరి తిరుమలకుమార్,బసరికారి తిరుపతయ్య గార్లను నేతకాని 1వ వీధి గ్రామ పెద్దలుగా నిర?యించినట్లు తెలిపారు.మొట్ట మొదటి సారిగా పెద్దల సమక్షంలో సంక్రాంతి పండుగకు ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట డిసెంబర్ 31, ప్రజా జ్యోతి :**కొత్త ఏడాది, కొత్త ఆశలు, కొత్త కోరికలు, కొత్త లక్ష్యాలు,కొత్త ఆశయాలు, కొత్త నిర?యాలు, కొత్త ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సుభిక్షతను అందించాలని ఆకాంక్షించారు. గత ఏడాది ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేయగలిగామని తెలిపారు.రాబోయే రోజుల్లో రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాల సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తానని స్పష్టం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ప్రజలతో, ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేస్తానని అన్నారు.ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సంతోషాలు, శుభఫలితాలు తీసుకురావాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# గణపురం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**



**గణపురం(ప్రజాజ్యోతి)డిసెంబర్ 31:** గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు గ్రామ ప్రజలకు 2026 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. గ్రామ ప్రజలు, భూపాలపల్లి ఎమ్మెల్యే సహకారంతో 2026 సంవత్సరంలో గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. పాలన వ్యవహారాల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు అధికారులు సహకరించాలని సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు విజ్ఞప్తి చేశారు.

## వెంకటయ్య వ్యాఖ్యలపై బిఆర్ఎస్ ఫైర్

**వర్ధన్నపేటలో అడుగు పెట్టనివ్వం**



**వర్ధన్నపేట, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి): .**
వర్ధన్నపేట లో వంద పడకల ఆసుపత్రి స్థలంపై ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య చేసిన వ్యాఖ్యలు వర్ధన్నపేటలో రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఆసుపత్రిని అగ్రవరా?లు తరలించుకుపోయారన్న వెంకటయ్య ఆరోపణలను బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఆసుపత్రి విషయంలో వెంకటయ్య లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ మండిపడింది.ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే వర్ధన్నపేట పట్టణంలో అడుగు పెట్టనివ్వబోమని ఖబడ్దార్'అంటూ హెచ్చరించారు, రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చు పెట్టవద్దని, అభివృద్ధికి సహకరించాలని బిఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్ మాట్లాడుతూ గతంలో వర్ధన్నపేట తాలూకా కేంద్రంగా 100 గ్రామాల ప్రజలకు సేవలు అందించడం జరిగింది అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 30పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి గా మార్చడానికి కావాల్సిన 26 కోట్ల రూపాయలను మంజూరు చేయడం కూడా జరిగింది. ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు గారు ఉప్పరపల్లి క్రాస్ నుండి లోపలికి రెండు కిలోమీటర్ల దూరంలో ఆసుపత్రి నిర్మాణానికి స్థానిక సంస్థల ఎన్నికల ముందు కొబ్బరికాయ కొట్టడం జరిగింది ఇది పూర్తిగా వర్ధన్నపేట పట్టణ ప్రజలను మోసం చేసినట్టే అని అన్నారు ఎలాంటి సౌకర్యాలు లేని చోట ఆస్పత్రి నిర్మిస్తే రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటారు, కేవలం అక్కడ చుట్టుపక్కల ఉన్న రియల్ ఎస్టేట్ ను ప్రోత్సహించడానికి ఈ యొక్క హాస్పిటల్ ను తరలిస్తున్నారు అని అన్నారు ఈ సమావేశంలో మండల అధ్యక్షులు తుళ్ళ కుమార్ స్వామి, జిల్లా నాయకులు తుమ్మల యాకయ్య, సిలువేరు కుమార స్వామి,కొండేటి శ్రీనివాస్, కంజర్ల మహేష్, అయిత ఎల్లయ్య, కొండేటి సుధాకర్, ఎలికట్టే యాకయ్య, కందుగుల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యంఈదులకంటి రవీందర్ రెడ్డి

**రాయపర్తి డిసెంబర్ 31 ప్రజాజ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,రాగన్న గూడెం గ్రామంలోరాగన్న గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు పూలుగు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో..నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు,సన్మానం చేసి,శు భాకాంక్షలు తెలిపి,త్వరలో రాబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలనూ సన్నద్ధం చేసినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సమన్వయంతో పనిచేసి,పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలని,ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు దేశానికే ఆదర్శం అని,రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షుడు హామ్యా నాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృపారెడ్డి,మరియు స్థానిక కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో అదుపుతప్పుతున్న విద్యా వ్యవస్థఅడుగడుగునా ఫుడ్ పాయిజనింగ్, విద్యార్థులపై దాడులు

**అధికారుల లోపం వల్లనే ఇలాంటి ఘటనలు**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు వినతి పత్రం అందించిన విద్యార్థి యువజన సంఘాలు**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,డిసెంబర్ 31.**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్సీ గర్ల్స్ కళాశాల హాస్టల్ కు మంత్రి అడ్లూరీ లక్ష్మణ్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పర్యటించారు. రెండు రోజుల క్రితం జరిగిన సంఘటన పై వారు విద్యార్థులతో మాట్లాడిన అనంతరం భూపాలపల్లి జిల్లా విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, డిఐవైఎఫ్ ప్రజా సంఘాలు మంత్రికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నేరెళ్ల జోసెఫ్,వేముల శ్రీకాంత్, భూక్యా నవీన్ నాయకులు మాట్లాడుతూ వరుసగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు తరచూ ఫుడ్ పాయిజనింగ్, విద్యార్థినిలపై దాడులు, కరెంటు షాక్ ఇతర సంఘటనల వల్ల అధికారుల లోపం స్పష్టంగా కనబడుతుందని తెలిపారు. కేవలం జిల్లా అధికారుల నిర్లక్ష్యం వల్లనే తరచూ ఇలాంటి ఘటన జరుగుతూ విద్యార్థులు ఆవేదన గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను కేటాయించినప్పటికీ ఎవ్వరు కూడా నెలలో కనీసం ఒక్కరోజు



కూడా హాస్టలకు రాకపోవడం, వారి సమస్యలు తెలుసుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ ద ృష్టిలో పెట్టుకొని అధికారులు,విద్యార్థి యువజన సంఘాలతో కమిటీ వేసి ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు. జిల్లాలో వారానికి ఒకసారైనా కలెక్టర్ ప్రతి ప్రభుత్వ హాస్టల ను పర్యటించాలని డిమాండ్ చేశారు.

## పాలకుర్తి కొమురయ్య దశదినకర్మ లో పాల్గొన్న సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి

**రాయపర్తి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రములోని.పాలకుర్తి రిటైర్డ్ లైబ్రేరియన్ కొంరయ్య గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో బుధవారం పాల్గొని ఆయన చిత్రపటానికివాళు లర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసినరాయపర్తి గ్రామ సర్పంచ్గారె సహేంద్ర భిక్షపతి.వారి వెంట మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కల్యాణ్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ మహ్మద్ మహమూద్మైనారిటీ నాయకులు



మహ్మద్ హుస్సేన్మహ్మద్ రియాజ్ లు పాల్గొన్నారు .

## మాదాపురం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**దేవరుప్పుల డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నల్ల లలిత, గ్రామ సర్పంచ్ పంజాల శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ పంజాల శ్రీధర్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా పాఠశాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత గ్రామస్తుల అందరిపై ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపిపిసి చైర్మన్ వసంత, ఉప సర్పంచ్ లక్ష్మి, వార్డు



సభ్యులు ఏనుగుతల కొమురయ్య, చిలుకాని అనిల్, కొడగాని రమ్య, బెజగం ధనలక్ష్మి, గుర్రం యకయ్య, కొంగరి యమున, పేరపు నరేష్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనగిరి రవీందర్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన

**స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య**

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 31.12.2025:**
బుధవారం హనుమకొండ జిల్లా కాజీపేటలోని సిద్ధార్థనగర్ లో స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే బోనగిరి ఆరోగ్యం పెద్ద కుమారుడు బోనగిరి రవీందర్ మరణించినందున బోనగిరి రవీందర్ పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారి తో పాటు



స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల బాబు కాంగ్రెస్ సేవా దళ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మామిడాల సోమనారాయణ అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు , ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# బొమ్మకంటి సారమ్మ కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన కంది కృష్ణ చైతన్య రెడ్డి

**ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం వితరణ**

**చెన్నారావుపేట డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి) :**
చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన బొమ్మకంటి సారమ్మ ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి మరియు గ్రామ సర్పంచ్ కంది శ్వేత క ృష? చైతన్య రెడ్డి బుధవారం మ ృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు.స్థానిక నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లిన క ృష చైతన్య రెడ్డి, మ ృతురాలి కుమారులు రాజు, మల్లయ్య, సాంబయ్య, ఐలయ్యలను ఓదార్చారు. అనంతరం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బార్ల దేవదాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మేట సాంబయ్య, మాజీ డైరెక్టర్



జంగిలి రాజు, ప్రభాకర్, యాకుబ్, పాణి, రాజేందర్, కనకరాజు, ఉప్పలయ్య, మధు, శ్రీను, సామ్యూల్, లక్ష్మణ్, నర్సయ్య, సాగర్, నవీన్, పవన్, లింగమూర్తి, పోషయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల అరాచకాలు సాగనివ్వం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**చెన్నారావుపేట డిసెంబర్ 31( ప్రజా జ్యోతి) :**
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, అధికార పార్టీ అండతో పోలీసులు అక్రమ కేసులు బనాయించడం తగదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.పోలీసుల 'చిట్టా' నా దగ్గర ఉంది.. వారం రోజుల్లో తేలుస్తాం.! అన్నారు.చెన్నారావుపేట పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా, బాధితులపైనే అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. చెన్నారావుపేట పోలీసుల అవినీతి లెక్కలు, ఎక్కడెక్కడ ఎంత తిన్నారనే ఆధారాలు నా దగ్గర ఉన్నాయి,అన్నారు.గూగుల్ పే, ఫోన్ పే ద్వారా జరిగిన లావాదేవీల సాక్ష్యాలు సిద్ధంగా ఉన్నాయి.పోలీసుల తీరుపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ మరియు రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం. వారం రోజుల్లోనే మీ సంగతి తేలుస్తాం అని పోలీసులను హెచ్చరించారు.క్యూ లైన్లలో రైతుల అరిగోస పడుతూ,కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు మొదలయ్యాయని సుదర్శన్ రెడ్డి విమర్శించారు. యూరియా కోసం మహిళలు, వ ృద్ధులు చలిలో అర్ధరాత్రి నుంచి క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రావడం ఈ ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. ఎన్నికల సమయంలో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, ఇప్పుడు కేవలం సన్న వడ్లకే పరిమితం చేయడం ప్రజలను వంచించడమేనని ధ్వజమెత్తారు. ఇప్పటికీ రూ. 28.70 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించలేదని




గుర్తు చేశారు.బీఆర్ఎస్ హయాంలో మంజూరైన అభివ ృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే నిలిపివేస్తుందని సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.పాకాల వాగు, తిమ్మరాయనిపహాడ్ బ్రిడ్జి టెండర్లను ఎందుకు పిలవడం లేదని ఎమ్మెల్యేను నిలదీశారు సెంట్రల్ లైటింగ్ కోసం మంజూరైన రూ. 7.50 కోట్లను వెనక్కి పంపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త నిధులు తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారని విమర్శించారు.చెరువుకొమ్ము తండాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేసినా పోలీసులు పట్టించుకోలేదని, తల పగిలిన వార్డు సభ్యుడిపైనే కేసు పెట్టడం దారుణమని అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎన్నికల కన్వీనర్, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు మరియు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ ఎస్ ఇ గా బాధ్యతలు చేపట్టిన సంపత్ రెడ్డిని సన్మానించిన

**విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :**
జనగామ జిల్లా కేంద్రంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎస్ ఇ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ సంపత్ రెడ్డి కి జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దీగోజు.నరసింహ చారి, కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దీగోజు సాంబాచారీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ కొరకు ప్రభుత్వం ఇచ్చినటువంటి ఫోర్త్ కేటగిరి కరెంటును జిల్లాలోని కార్పెంటర్ షాపులకు ఇచ్చే క్రమంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. దానికి ఎస్.ఈ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు



బత్తోజు సిద్ధిరాములు, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ కుమార్, సుత్తోజు వీరాచారి కాసోజు సంతోష్ ముమ్మాడి గణేష్ బత్తోజు వీరాచారి మందోజు నరసింహ చారి పాల్గొన్నారు.

# నక్ష డిజిటల్ సర్వేను వేగవంతం చేయాలి

**వర్ధన్నపేట డిసెంబర్ 31, ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా నక్ష డిజిటల్ సర్వేను అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని బుధవారం తహసిల్దార్ విజయసాగర్, మున్సిపల్ కమిషనర్ సుధీర్ బాబు పరిశీలించారు. ఈ సందరరేగా సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. భూసరిహద్దులు,



ఆస్తి వివరాలు ఖచ్చితంగా నమోదు చేసి పారదర్శకత సాధించాలని తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

**చెల్పూర్ సర్పంచ్ కావటి రజిత రవీందర్**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 31 :**
గణపురం మండలం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెల్పూర్ సర్పంచ్ కావటి రజిత రవీందర్ అన్నారు. బుధవారం ఆమె ఆసుపత్రిని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల కోసం వచ్చే రోగులకు నిరంతరం వైద్యం అందేలా చూడాలన్నారు. సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందరరేగా సర్పంచ్ ను వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి , గౌతమ్,ఆయుష్ డాక్టర్గీత,సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్స్, టెక్నిషన్,పంచాయతీ కార్యదర్శి హేమంత్ గౌడ్ దారకొండ నాగరాజు, పెరక మనోహర్, కారోబార్ వేణు లు పాల్గొన్నారు

# ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినా

**కాల్ నాయక్ తండ సర్పంచ్**

**చెన్నారావుపేట డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి) :**
చెన్నారావుపేట మండలం కాల్ నాయక్ తండా గ్రామంలో ఉపాధి హామీ పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ కాల్ నాయక్ తండ ఫీల్డ్ అసిస్టెంట్ జంపాల రాజయ్యపై సర్పంచ్ మరియు గ్రామస్తులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు.గత మూడు సంవత్సరాలుగా గ్రామంలో ఉపాధి హామీ పనులు జరగడం లేదని, కనీసం నర్సరీ పనులను కూడా ఫీల్డ్ అసిస్టెంట్ పట్టించుకోవడం లేదని నిన్న నిర్వహించిన గ్రామసభలో ప్రజలు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ అసలు గ్రామంలో అడుగుపెట్టి చాలా కాలం అవుతోందని, దీనివల్ల కూలీలు ఉపాధి కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామసభలో తీసుకున్న నిర?యం మేరకు, గ్రామ ప్రజలు మరియు పాలకవర్గం సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సర్పంచ్ బుధవారం ఎంపీడీవోకు అందజేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న రాజయ్యను వెంటనే విధుల్లోంచి తొలగించాలని, ఆయన స్థానంలో గ్రామానికి చెందిన అర్హుడైన వ్యక్తిని నియమించి ఉపాధి పనులు సాఫీగా జరిగేలా చూడాలని కోరారు.

# అట్టహాసంగా ఉప సర్పంచ్ బండి హరీష్ జన్మదిన వేడుకలు

**చెన్నారావుపేట డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని అమీనాబాద్ గ్రామ ఉప



సర్పంచ్, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు బండి హరీష్ జన్మదిన వేడుకలు బుధవారం గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా ఆయన అమీనాబాద్ యూపీఎస్ పాఠశాల విద్యార్థులు మరియు అంగన్‌వాడీ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి తన పుట్టినరోజును జరుపుకున్నారు. అనంతరం చిన్నారులకు అరటి పండ్లను పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ ధారా రంజీత్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ పాల్గొని హరీష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఊరుకొండ లింగస్వామి, వార్డు సభ్యులు దయ్యాల రాజు, మురహరి శంకర్, అలాగే నాయకులు ఊరుగొండ కుమారస్వామి, అమ్మ చిరంజీవి, బండి దిలీప్, ఊరుగొండ సంపత్, షేక్ ఇమామ్, గోనే రాజన్న, మరాఠీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీ ఆ ర్టి యు క్యాలెండర్ ఆవిష్కరణ

**రాయపర్తి డిసెంబర్ 31 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ రాయపర్తి మండల శాఖ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కటకం రఘు చే 2026 నూతన సంవత్సర క్యాలెండర్ బుధవారం ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల అధ్యక్షులు.ఆవుల రవీందర్ ,మండల ప్రధాన కార్యదర్శి గాదె. ప్రవీణ్ రెడ్డి ఉపాధ్యాయులు శ్రీ భోజ్య నాయక్, వి ఆర్.ఆచార్య,సత్యనారాయణ, నాగరాజు, వీరస్వామి, నవీన్, రాజు, ఉషారాణి, లక్ష్మీ ప్రసన్న, శ్రీదేవి ,అయేషా సుల్తానా,




రమాదేవి లు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం అందరి జీవితంలో వెలుగు నింపాలి

**వర్ధన్నపేట డిసెంబర్ 31, ప్రజా జ్యోతి :**
2026 నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితంలో వెలుగులు నింపాలని వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి ఆకాంక్షించారు. కాల ప్రవాహంలో ఎదురొచ్చే మంచి చెడులను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించే స్థిత ప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావాహ ద ృక్పథంతో తమ జీవితాలను చక్కదిద్దుకోవాలని కోరారు. ఆశతో జీవించడమే జీవిత పరమార్ధమని ప్రజలందరూ మంచి జరుగుతుందని ఆశతో జీవించాలని అన్నారు. నూతన



సంవత్సరంలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని నూతనంగా ఎన్నికైన సర్పంచులు గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరూ వారి రంగాల్లో అభివ ృద్ధి సాధించాలన్నారు. నాయకులకు, మేధావులకు, కళాకారులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

## హసన్‌పర్తి మండల సర్పంచుల ఫోరం కమిటీ ఏర్పాటు

**హసన్‌పర్తి,డిసెంబర్-31(ప్రజాజ్యోతి):**
హసన్‌పర్తి మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచులతో మండల స్థాయి సర్పంచుల ఫోరం కమిటీని ఏర్పాటు చేశారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు తంగెలపల్లి తిరుపతి ఆధ్వర్యంలో పదిహేను గ్రామపంచాయతీల సర్పంచులు సమావేశమై కమిటీని నియమించారు.ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గంటూరుపల్లి సర్పంచ్ చల్లా రాకేష్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అర్వపల్లి సర్పంచ్ అంబాల ప్రభాకర్‌గౌడ్‌ను ఎంపిక చేశారు. కార్యదర్శిగా అనంతసాగర్ సర్పంచ్ రామంచ వెన్నెలను నియమించారు.కమిటీ ఏర్పాటుకు సహకరించిన వర్ధన్నపేట



శాసనసభ్యులునాగరాజుకు,అలాగేపదిహేను గ్రామపంచాయతీల సర్పంచులకు నిర్వాహకులు హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులకు సదరం సర్టిఫికెట్ అందించాలి

**సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్**

**వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం**






**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 31( ప్రజాజ్యోతి):**
రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రమం తప్పకుండా సదరం శిబిరాలు నిర్వహించాలని, అర్హులకు సదరం సర్టిఫికెట్లు అందించాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. సదరం శిబిరాల నిర్వహణ, యూడీఐడీ తదితర అంశాలపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీఆర్డీఓలు, అధికారులతో సెర్ప్ సీఈవో బుధవారం వీడియో కానేరేన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా సదరం శిబిరాల నిర్వహణ, పెండింగ్ అప్లికేషన్ల వివరాల పై ఆరా తీశారు.సెర్ప్ సీఈవో మాట్లాడారు. సదరం శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, దరఖాస్తుదారులకు సమాచారం చేరవేయాలని, వారు ఆబ్సెంట్ కాకుండా చూసుకోవాలని సూచించారు. వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. భవనాలు, ఫర్నిచర్, ఇతర సౌకర్యాల కోసం నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం అవసరమైన వైద్యులను నియమించు కోవాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి వెంటవెంటనే నిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. యూడీఐడీ కార్డుల జారీ, ఇతర అంశాలపై వివరించారు.వీడియో కానేరేన్స్ లో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పీడీ డీఆర్డీఏ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :**
జనగామ పట్టణంలో ప్రముఖ లక్ష్మి శ్రీనివాస ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపు యాజమాన్యం వేములూరి రాజేంద్రప్రసాద్ తమ కస్టమర్లు, కార్పెంటర్ మిత్రుల ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ పట్టణంలో నూతన గ ృహ నిర్మాణాలకు ప్లైవుడ్, హార్డ్వేర్ సామాన్లు హెూల్సేల్ అండ్ రిటైల్ ధరలకు నాణ్యమైన మెటీరియల్ అందించనున్నట్లు తెలిపారు. జనగామ జిల్లాలోని అన్ని మండలాల కార్పెంటర్ మిత్రులు, నూతన గ ృహ నిర్మాణ యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దీగోజు నరసింహ చారి, దీగోజు సాంబాచారి, బత్తోజు సిద్ది రాములు, చెల్లోజు నవీన్ కుమార్, కాసోజు సంతోష్, సుత్తోజు వీరాచారి, ముమ్మాడి గణేష్, సిద్దోజు రమేష్, బత్తోజు వీరచారి, మాజోజు సత్యనారాయణ, పడకంటి శ్రీరాములు, మందోజు నరసింహ చారి పాల్గొన్నారు.

## జఫర్ గడ్ పోలీస్ వారి హెచ్చరిక

**జ్ఞాన తెలంగాణ జఫర్ గడ్ 31.12.2025:**
నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘించి హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవు.న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా వాహనాలు నడపడం, నిర్లక్ష్య డ్రైవింగ్ రేసింగ్‌లు,ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి నేరాలు చేస్తూ పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కేసులు నమోదు చేయబడతాయి.అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పోలీసుల అనుమతి లేకుండా డీజేలు (%ఱజీ%) ఏర్పాటు చేయడం వంటి చర్యలపై కూడా కఠినంగా వ్యవహరించబడుతుంది. జఫర్గడ్ మండల పరిధిలోని ప్రజలందరూ పోలీసులకు సహకరించి, నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని సబ్ ఇన్స్పెక్టర్ బి రామారావు కోరడమైనది.చట్టాన్ని గౌరవించండి మీ భద్రత మీ చేతుల్లోనే ఉంది అని అన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**వర్ధన్నపేట డిసెంబర్ 31, ప్రజా జ్యోతిః**
వర్ధన్నపేట మండలం, కట్ర్యాల గ్రామంలో కేంద్ర ప్రభుత్వ రైతు కిసాన్ సమ్మన్ నిధి పెంచడంతో గ్రామ సర్పంచ్ సుల్తాన్ రమ్య హర్షం వ్యక్తం చేశారు. బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమ ప్రభుత్వం అని తెలిపారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి జడ సతీష్, జిల్లా మహిళా నాయకురాలు మంజుల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

